పొన్నూరు రూపురేఖలు మారుస్తా..

- నీతి నిబద్ధతతో పనిచేస్తా
- సంగం డెయిరీ పాడి రైతులది.. కుటుంబ ఆస్తిగా మలుచుకున్న ధూళిపాళ్ల
- ప్రజా సంక్షేమంలో వలంటీర్ల పాత్ర కీలకం
- వలంటీర్లతో ఆత్మీయ సమావేశంలో వైఎస్సార్ సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ



సభలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ


చేబ్రోలులో జరిగిన కార్యక్రమంలో వలంటీర్లతో అంబటి మురళీకృష్ణ

పొన్నూరు: రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేయడంలో వలంటీర్ల పాత్ర ఎంతో కీలకమని వైఎస్సార్ సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీ కృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో అంబటి మురళీకృష్ణ వలంటీర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సభకు పార్టీ ముస్లిం నాయకుడు షేక్ నాజర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధి ఊసేలేకుండా పాతికేళ్లు ఎమ్మెల్యేగా పాలన సాగించిన ధూళిపాళ్ల నరేంద్రకు 2019 ఎన్నికలలో పొన్నూరు ప్రజలు తగిన బుద్ధిచెప్పి ఓటమిని బహుమతిగా ఇచ్చారని, అదే గిఫ్టును రానున్న ఎన్నికలలో కూడా ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇటీవల తనపై అర్థం లేని ఆరోపణలు చేసిన ధూళిపాళ్ల నరేంద్రకు వాటిని నిరూపించమని సవాల్ విసిరి 76 గంటలు పూర్తయినా ఇప్పటివరకూ ఎలాంటి సమాధానం చెప్పకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. సంగం డెయిరీ పాడి రైతులకు చెందిందని, ధూళిపాళ్ల నరేంద్ర కుటుంబ ఆస్తికాదని, కానీ ఒక్క రూపాయి పెట్టుబడిలేని ధూళిపాళ్ల సొంత ఆస్తిలా సంగం డెయిరీపై వచ్చే ఆదాయాన్ని స్వాహా చేస్తున్న విషయాన్ని ప్రజలు గ్రహించాలని పేర్కొన్నారు. డెయిరీకి చెందిన 10 ఎకరాలను డీవీసీ ట్రస్టుకు బదలాయించి, హాస్పిటల్ నిర్మించి కుటుంబ సంక్షేమం కోసం దాన్ని నడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. వైఎస్సార్ సీపీలో ప్రజలకు సేవలందించడం ద్వారా మాత్రమే ఎమ్మెల్యే టికెట్లు దక్కుతాయన్నారు. వలంటీర్లకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తన వద్ద ఆర్థిక వనరులు మెండుగా ఉన్నాయని, ప్రజల కోసం ఎంతటి వ్యయం చేసేందుకైనా సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. మీ కోసం ఖర్చు చేసే ఏ ఒక్క రూపాయి కూడా నియోజకవర్గం నుంచి వెనక్కి తీసుకెళ్లనని స్పష్టం చేశారు. సీఎం జగన్ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న సంక్షేమాన్ని స్ఫూర్తిగా తీసుకొని పొన్నూరు నియోజకవర్గంలో 120 కి పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా నియోజకవర్గంలోని 52 గ్రామాల్లో 60కి పైగా వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి కంప్యూటరైజ్డ్ కంటి పరీక్షలు నిర్వహించి సుమారు 24 వేల మంది ప్రజలకు కళ్లజోళ్లు అందించినట్లు తెలిపారు. గుండె వ్యాధిగ్రస్తులకు ఎంతోమందికి యాంజియోగ్రాంలు, స్టంట్‌లు వేయించినట్లు తెలిపారు. నిరంతరం నిర్వహించిన సంక్షేమ కార్యక్రమాల స్ఫూర్తిగానే తనకు వైఎస్సార్ సీపీ పొన్నూరు అభ్యర్థిగా అవకాశం దక్కిందన్నారు. పొన్నూరును అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుతానని హామీ ఇచ్చారు. అనంతరం ఉత్తమ వలంటీర్లకు బహుమతులు అందజేశారు. మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, ఎంపీపీ భవనం పద్మలీల, జెడ్పీటీసీ రమేష్, ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, నాయకులు రాజకుమారి, షేక్ షర్మిల, బి.రంగారావు, దాసరి నారాయణరావు, బొనిగల వేణుప్రసాద్, వజ్రాణం ప్రసాద్, షేక్ జానీబాషా, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంతోషమే ముఖ్యమంత్రి లక్ష్యం..

చేబ్రోలు: రాష్ట్రంలోని పేద ప్రజల సంతోషమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పొన్నూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలులోని పరిమి సత్యనారాయణ కల్యాణ మండపంలో శనివారం వలంటీర్ల ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశానికి సొసైటీ అధ్యక్షుడు చందు సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గంలో ఏడాదికాలంగా బజరంగ్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అన్ని గ్రామాల పరిధిలో 20వేల మందికి కళ్లజోళ్లు, గుండె సమస్యలకు వైద్య సేవలు, వికలాంగులకు ట్రై సైకిళ్లు,జైపూరు కాళ్లు అందజేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు పేదలకు అందజేస్తున్న వలంటీర్లు జగనన్న సైన్యం అన్నారు. తాను కూడా మీ లాగానే ఒక పెద్ద వలంటీర్‌నన్నారు. శాసనసభ్యునిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జడ్పీ వైస్ చైర్మన్ బి.అనూరాధ, ఎంపీపీ కొక్కిలగడ్డ సాహితి, సొసైటీ అధ్యక్షుడు చందు సాంబశివరావు, కో ఆప్షన్ మెంబర్ షరీఫ్, చేబ్రోలు ఉప సర్పంచ్ చౌడయ్య, బి.అప్పిరెడ్డి, జి శ్రీరెడ్డి, మన్నెం వేణుగోపాలరావు, జాలయ్య, వై వీరాంజనేయరాజు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

చేబ్రోలు, నారాకోడూరు, సుద్దపల్లి గ్రామాలకు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పొన్నూరు అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ శనివారం అందజేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించటం జరిగిందన్నారు.

క్లుప్తంగా

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



పొన్నూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అంబటి మురళీకృష్ణ అందజేశారు. పట్టణానికి చెందిన పత్రి భాగ్యలక్ష్మికి రూ. 22 వేలు, దాసరి గోపీచంద్ రూ. 28 వేలు, ఏలూరి వంశీకృష్ణ రూ.56 వేలు, కోసూరి వీర కల్యాణికి 20 వేలు, పోలూరి చైతన్యసాయికి రూ.1.50లక్షలు, గుమ్మడి శ్రీలతకు రూ.57 వేలు, ఆరిపుల్లాకు రూ.12 వేలు, నవీన్‌కు. రూ.1.40 లక్షలు,. సౌభాగ్య కృష్ణేశ్వరరావుకు రూ.60 వేలు, భవానీ రూ.60 వేలు, భ్రమరాంబకు రూ. 65 వేలు, మండల పరిధిలో 13 మంది లబ్ధిదారులకు రూ.6.12 లక్షలు అందజేశారు.

ఓవర్‌హెడ్ ట్యాంక్ ప్రారంభం

కొమ్మూరు(కాకుమాను): గ్రామ ప్రజలకు సకాలంలో సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ గేరా జ్యోతి అన్నారు. మండలంలోని కొమ్మూరులో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.50 లక్షల వ్యయంతో ఓవర్‌హెడ్ ట్యాంకు, మైక్రో ఫిల్టర్ ప్లాంట్‌లను శనివారం ఉదయం సర్పంచ్,జడ్పీటీసీ ముజావర్ షేక్ గుల్జార్ బేగం,ఎంపీటీసీ గేరా అలేఖ్యలు ప్రారంభించారు. ఎంపీటీసీ గేరా అలేఖ్య, గేరా పున్నారావు, పొన్నూరు షేక్ కరిముల్లా, పంచాయతీ కార్యదర్శి రంగారావు,వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో వంటకాల తయారీపై శిక్షణ

గుంటూరు రూరల్: చిరుధాన్యాలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై.వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతునేస్తం ఫౌండేషన్ సహకారంతో కర్షక్ సేవా కేంద్రం నిర్వహణలో ఈనెల 30, 31, ఏప్రిల్ 1 తేదీలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చిరుధాన్యాలతో తయారుచేసే వివిధ రకాల వంటకాలపై శిక్షణ కార్యక్రమం వట్టిచెరుకూరు మండలం, పుల్లడిగుంట దగ్గరలో, కొర్నెపాడు గ్రామం, రైతునేస్తం ఫౌండేషన్‌ఆవరణలోని రైతు శిక్షణా కేంద్రంలో నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనేవారికి రైతునేస్తం ఫౌండేషన్‌లో వసతి, మిల్లెట్ భోజనం సదుపాయం కలదని తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు 9705383666, 9553825532 ఫోన్ నెంబర్లలో తప్పనిసరిగా ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు

చేబ్రోలు: విద్యుత్ అక్రమ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విద్యుత్ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కేవీఎల్ఎన్ మూర్తి తెలిపారు. చేబ్రోలు మండల పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ విజిలెన్స్ అధికారుల బృందం తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలలో 138మంది సర్వీసులకు సంబంధించిన వినియోగదారుల నుంచి అదనపు లోడ్ వాడుతున్నారని గమనించి వారి వద్ద నుంచి రూ.6.71లక్షల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. తెనాలి డివిజన్ ఆపరేషన్ ఈఈ వీవీ చిరంజీవి ఆధ్వర్యంలో 62 బృందాలు మండల పరిధిలోని 13 గ్రామాల పరిధిలో 5289 సర్వీసులను పరిశీలించారు. వీటిలో 138 సర్వీసుల నుంచి విద్యుత్ అదనపు లోడ్ నిమిత్తం అపరాద రుసుంను విధించినట్లు తెలిపారు. విద్యుత్‌శాఖాధికారులు ఎంవై వెంకటేశ్వరరావు, స్థానిక ఏఈ సుధీర్, విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

పొన్నూరు: ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని వైఎస్సార్ సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంబటి మురళీకృష్ణ పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమితి వ్యవస్థాపకులు గుడివాడ వేణుగోపాల్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

మంచి నిర్ణయాలు ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలు

గుంటూరు రూరల్: విద్యార్థి దశనుంచి తీసుకునే మంచి నిర్ణయాలు ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలవుతాయని టాలెంట్ యాక్సిస్టెన్ లీడర్ ఇ.దయాకర్ తెలిపారు. నగర శివారుల్లోని లాం నందున్న చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న సోపమ్ 2024 యువజనోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చలపతి విద్యాసంస్థల అధినేత వైవీ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థి విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విద్యను నిర్లక్ష్యం చేయరాదన్నారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వై.సుజిత్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్.చంద్రశేఖర్‌లు మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న బలసాని కిరణ్‌కుమార్

- జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం
- వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్

గుంటూరు రూరల్: ప్రతి ఒక్కరం సమష్టిగా కృషిచేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సైనికుల్లా పనిచేద్దామని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని జేకేసీ కళాశాల రోడ్డులోగల క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధుల సమావేశంలో బలసాని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేశాడన్నారు. తల్లి కడుపులోని బిడ్డనుంచి ఆశీర్వదించే అవ్వాతాతల వరకూ ప్రతి ఒక్కరికి ఇంటివద్దకే సంక్షేమ పథకాలను అందించారన్నారు. చంద్రబాబు అతని తొత్తు పార్టీలు జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను దోచుకున్నారని గుర్తు చేశారు. ప్రజలు చంద్రబాబును నమ్మే పరిస్థితిలో లేరని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. బూత్ కమిటీలనుంచి కార్యకర్తల వరకూ ప్రతి ఒక్కరూ జగనన్న చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు తెలియజేయాలన్నారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు మన జగనన్న అని తెలిపారు. మాట ఇచ్చాడంటే చేసి తీరుతాడని ప్రతి కార్యకర్తకు ఆయన అండగా ఉంటాడని గుర్తు చేశారు. జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్పొరేటర్లు, పలు డివిజన్‌ల కన్వీనర్లు, సొసైటీ చైర్మన్‌లు, డైరెక్టర్‌లు, అనుబంధ విభాగాల నాయకులు, పలు కార్పొరేషన్‌ల డైరెక్టర్‌లు, గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు, జేసీఎస్ కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికట్టాలి

పెదనందిపాడు(కాకుమాను): సమాజంలో ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలని ఐసీడీఎస్ సీడీపీఓ సుజాతదేవి అన్నారు. మండల కేంద్రం పెదనందిపాడు బీసీ–3 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం బాల్య వివాహాలు, రక్తహీనత తీసుకోవల్సిన అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ వివాహ వయస్సు వచ్చేవరకు బాలికలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైన బాల్య వివాహాలు చేస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. బాల్య వివాహాలు చేయడం వలన చిన్న వయస్సులోనే గర్భం వచ్చే అవకాశాలు ఉన్నాయని దీని వలన స్త్రీలల్లో రక్త హీనత లోపించి ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు.

అంబరాన్నంటిన సంబరాలు

- బలసాని ఇంటివద్ద బాణసంచా పేల్చి సంబరాలు చేసిన వైఎస్సార్ సీపీ శ్రేణులు
- ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపై హర్షం


బాణసంచా పేల్చి సంబరాలు చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు


హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు

గుంటూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బలసాని కిరణ్‌కుమార్ పేరును ప్రకటించటంతో నియోజకవర్గవ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు జేకేసీ కళాశాల రోడ్డులోని బలసాని ఇంటివద్ద భారీ బాణసంచా పేల్చి, కేక్‌లు కట్‌చేసి స్వీట్లు పంచి, డీజేలతో తమ నాయకుడికి శుభాభినందనలు తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో బలసానిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణులంతా మేం సిద్ధం అంటూ పోస్టర్‌లతో నినదించారు. నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు తదితరులున్నారు.

ప్రత్తిపాడులో హర్షాతిరేకాలు..

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలసాని కిరణ్‌కుమార్ పేరును పార్టీ అధిష్టానం ప్రకటించడంతో ప్రత్తిపాడులో సంబరాలు అంబరాన్నంటాయి. పార్టీ శ్రేణులు నియోజకవర్గ కేంద్రంలోని పాతమల్లాయపాలెం కూడలిలో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గుంటూరు–పర్చూరు పాతమద్రాసు రోడ్డుపై పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి సంబరాలు జరిపారు. స్వీట్లు పంచిపెట్టారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని, బలసాని గెలుపు నల్లేరు మీద నడకేనని నినదించారు. కార్యక్రమంలో గట్టు విజయ్, బాపతు వెంకటరమణ, గంగిరెడ్డి పరమారెడ్డి, కాసు రాజశేఖర్ రెడ్డి, కట్టా సుబ్బారావు, పఠాన్ సబ్జాఖాన్, జొన్నలగడ్డ ఏసు, అమృతయ్య, మేరిబాబు, బాపతు గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ


వెనిగండ్ల జెడ్పీ హైస్కూల్‌కు రూ.7 లక్షల చెక్కు అందజేస్తున్న బండి అశోక్‌రెడ్డి, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, ఎమ్మెల్యే గిరి


లేమల్లెపాడు స్కూల్‌కు రూ.లక్ష చెక్కు అందజేస్తున్న మంత్రి రజిని, బండి అశోక్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి

గుంటూరు ఎడ్యుకేషన్: స్తంభాలగరువులోని ఉడుముల సాంబిరెడ్డి–కోటిరత్నం బాలికల వసతి గృహంలో బండి సాహితీరెడ్డి చారిటబుల్ ట్రస్ట్, ఉడుముల కోటిరత్నం, ఇతర దాతల సహకారంతో 100 మంది విద్యార్థినులకు అదనపు గదులు, బండి సాహితీరెడ్డి రీడింగ్ హాలు నిర్మాణానికి శనివారం భూమిపూజ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, టి.కల్పలతారెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ పాల్గొని భూమిపూజ చేశారు. కార్యక్రమంలో భాగంగా బండి సాహితీరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పెదకాకాని మండలం వెనిగండ్లలోని జెడ్పీ హైస్కూల్లో బండి సాహితీరెడ్డి కళావేదిక నిర్మాణానికి రూ.7 లక్షలతో పాటు లేమల్లెపాడు ఎంపీపీ పాఠశాల మరమ్మతుల నిమిత్తం రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పొట్టిచైతన్యకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.25వేలు, విద్యార్థిని డాలీకి విద్యాభ్యాసం కోసం రూ.15వేలు అందజేశారు. దాతలు బండి అశోక్‌రెడ్డి, సుధావాణి దంపతులతో పాటు 36వ డివిజన్ కార్పొరేటర్ ఉడుముల లక్ష్మి, వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, వసతి గృహ వ్యవస్థాపకురాలు ఉడుముల కోటిరత్నం, చల్లా అంజిరెడ్డి, వణుకూరి సూరారెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, వెనిగండ్ల గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ ఎ.ధర్మారెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు


తక్కెళ్లపాడు ఎస్టీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మీకుమారి

పెదకాకాని: ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మీకుమారి అన్నారు. పెదకాకాని మండలంలోని పోలింగ్ కేంద్రాల పరిశీలనలో భాగంగా శనివారం ఉప్పలపాడు, తక్కెళ్లపాడు గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్తు, వెలుతురు ఉండేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు వచ్చే అధికారులు స్థానికంగా బస చేస్తారని, వారికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన వారిలో తహసీల్దార్ పెల్లూరి రత్నం, సెక్టార్ అధికారి శంకరరావు, ఆర్ఐ రాజేశ్వరి, సిబ్బంది ఉన్నారు.

అలరించిన వీవీఐటీ రంగస్థల వేడుక



పెదకాకాని: వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన థియేటర్స్ డే వేడుకలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈవేడుకలో విభాగాల వారీగా ప్రదర్శించిన 8 నాటికలు అలరించాయి. ఈకార్యక్రమానికి వర్ధమాన నటుడు, రంగస్థల యువ దర్శకుడు, నంది పురస్కార గ్రహీత రౌతు వాసుదేవరావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించగా, విజేతలకు వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ బహుమతులు అందజేశారు. స్త్రీల ప్రాముఖ్యాన్ని తెలియజేస్తు ఈసీఈ విద్యార్థులు ప్రదర్శించిన 'కలియుగ రామాయణం', ఆస్తుల కోసం నేటితరం పాట్లు చూపుతూ ఐటీ విద్యార్థులు ప్రదర్శించిన 'ఆర్థికలు', ప్రేమ గొప్పా తల్లిండ్రులు గొప్పా అంటూ ఈఈఈ విద్యార్థులు ప్రదర్శించిన 'సంఘర్షణ' నాటిక విశేషంగా ఆకట్టుకుంది. అలానే ఎస్‌అండ్‌హెచ్ విద్యార్థులు ప్రదర్శించిన 'తప్పెవరిదీ' నాటిక, రాజకీయ నేపథ్యంలో మెకానికల్ విద్యార్థులు 'కుర్చీపోటు' నాటిక, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుపుతూ సీఎస్ఈ విద్యార్థులు ప్రదర్శించిన 'ఈనాడు', తండ్రికొడుకుల ఇతివృత్తంగా సివిల్ విద్యార్థులు ప్రదర్శించిన 'నాన్న క్షమించు' తప్పొప్పులను సమానంగా స్వీకరించాలి అంటూ సీఎస్ఈ స్పెషలైజేషన్ విద్యార్థులు ప్రదర్శించిన 'క్షమా' వంటి విభిన్ననాటికలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి.

ఇంటి వద్దకే అధునాతన వైద్యం

- ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం
- సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి


సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, డీసీసీబీ చైర్మన్ లాలుపురం రాము

గుంటూరు రూరల్: రాష్ట్రంలో ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే గొప్ప ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైద్య రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వ విప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వాసుపత్రులను బలోపేతం చేయడం ద్వారా వాటిని కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్ది, అధునాతన వైద్యాన్ని గడప ముందుకే తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందని ఆయన కొనియాడారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన పలు చెక్కులను డీసీసీబీ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము)తో కలిసి అంకిరెడ్డిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అప్పిరెడ్డి స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. అందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆర్థికంగా బలోపేతమై, అసమానతలు తొలగి అంతరాలు లేని అందమైన సమాజం తయారౌతుందన్నారు. అందుకే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకానికి మరిన్ని మెరుగులు దిద్ది అన్ని రకాల జబ్బుల్ని ఆరోగ్యశ్రీలో చేర్చి నేడు అన్ని ప్రభుత్వాసుపత్రులలో ప్రతి ఒక్కరికీ రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీలో లేని వ్యాధులకు సైతం సీఎం రిలీఫ్ ఫండ్ కింద నగదు మంజూరు చేస్తూ ఏ ఒక్కరూ వైద్యం అందక ఇబ్బంది పడే పరిస్థితులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యంగా పరిపాలన చేస్తున్న మన సున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రజలంతా అండగా నిలవాలనీ... రానున్న ఎన్నికల్లో తిరిగి ఆయననే ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి), షేక్ రోషన్, మోతుకూరి వెంకటరత్నం, అచ్చాల వెంకటరెడ్డి, మార్కెట్ బాబు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై సరైన అవగాహన అవసరం


మాట్లాడుతున్న తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసద్ హుస్సేన్

చేబ్రోలు: విద్యార్థులు కార్పొరేట్ లా ప్రాక్టీస్ చేయాలంటే కాంట్రాక్టుల చట్టంపై సరైన అవగాహన ఉండాలని తెలంగాణలోని హైకోర్టు అడ్వకేట్ అసద్ హుస్సేన్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో 'కార్పొరేట్ లీగల్ ప్రాక్టీస్ అండ్ జనరల్ లిటిగేషన్' అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అసద్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రజల కోసం న్యాయపోరాటం చేయాలనుకుంటే ముందుగా చట్టంలోని మౌలికాంశాలను అర్థం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సివిల్ ప్రొసీజర్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్, కార్పొరేట్ చట్టాల పరస్పర సంబంధం గురించి వివరించి న్యాయ అభ్యాసానికి పునాదిగా ఉద్బోధించారు. కంపెనీల ప్రాథమిక నిర్మాణం, చట్టపరమైన బాధ్యతలతో పాటు వాటి పని గురించి ఆయన వివరించారు. కంపెనీ ఇన్ కార్పొరేషన్, ఆణచివేత, దుర్వినియోగం, షేర్‌హోల్డింగ్ మొదలైన వివిధ వివాదాల గురించి కూడా తెలియజేశారు. ఒక కార్పొరేట్ న్యాయవాది కోర్టు అధికార పరిధిని తెలుసుకోవడం, వర్తించే నిబంధనలు, కోర్టు మర్యాదలు మొదలైనవి వంటి విధానపరమైన అంశాలను విద్యార్థులకు వివరించారు.